Code : 007

# SAMPLE QUESTION PAPER

## (APR '2011 – SEP '2011)

## FIRSTTERM SUMMATIVE ASSESSMENT

## CLASS — X

## SUBJECT —TELUGU

**Time : 3 Hrs.** **Max. Marks — 80**

భాగం – 'ఎ'

**1.** కింది గద్యాంశాన్ని చదివి ప్రశ్నలకింద నీయబడిన సమాధానాల్లో సరైన దానిని ఎన్నుకొని రాయండి. **5 x 2 = 10**

ఆలోచనలను రూపొందించు కోవడానికి భాష ఒక సాధనం. భాష ప్రధానంగా ఒక సామాజిక విషయము. భాష సమాజంలోని అన్ని రంగాల్లోను వ్యవహారాలకు ఉపయోగపడుతున్నది. ఒక సమాజంలోని విజ్ఞానాభివృద్ధి ఆసమాజంలోని భాషలో ప్రతిబింబించాలి. విభిన్నమైన సమాజ అవసరాలన్నిటినీ ఆభాష ప్రయోజనాత్మకంగా సమర్థంగా నిర్వహించాలి.

ఆటవికులుగాని, అనాది జాతుల వాళ్ళుగాని మాట్లాడే భాషలు వాళ్ళ అభిప్రాయ ప్రకటనకు సరిపోవని అన్నవారు లేరు. నిజానికి 'తాన్సుబరీ' చెప్పినట్లుగా 'ఒక భాష దాన్ని మాట్లాడే ప్రజలకన్న గొప్పదీకాదు, తక్కువదీకాదు'. ఇంగ్లీషు తమ మాతృభాష కాకపోయినా ఆ భాషలోనే ప్రసంగించే పెద్దలు తమ అభిప్రాయాలను ఆలోచనలను తమ మాతృభాషలో చెప్పడానికి ప్రయత్నం చేయడం లేదు. ఈ పరిస్థితి శాశ్వతంగా ఇట్లాగే కొనసాగడం సాధ్యం కాదు. ఎందుకంటే ఇంగ్లీషునేర్చిన శిష్ములసంఖ్య మొత్తం జనాభాలో రెండు శాతం మాత్రమే.

ప్రశ్నలు:–

**i.** భాష ఎటువంటి సాధనం?

(క) ధనార్జనకు ఒక సాధనం.

(చ) ఆలోచనలను రూపొందించు కోవడానికి సాధనం.

(ట) భాష ఇతరులను నిందించుటకు ఒక సాధనం.

(త) భాష చుట్టరిక, బంధుత్వాలను కలిపే ఒక సాధనం.

**ii.** భాష దేనిని ప్రతిబింబించాలి?

(క) ఒక సమాజంలోని విజ్ఞానాభివృద్ధిని,

(చ) ఒక సమాజంలోని సంస్కృతిని,

(ట) ఒక సమాజంలోని ఆర్థిదాభివృద్ధిని,

(త) ఒక సమాజంలోని కుటుంబాభివృద్ధిని

**iii.** ఎవరి భాషలు, అభిప్రాయ ప్రకటనకు సరిపోవును.

(క) నాగరికుల, ఆటవికుల భాషలు

(చ) ఆటవికుల గ్రామవాసుల

(ట) పట్టణవాసుల, ఆటవికుల

(త) ఆటవికుల, అనాదిజాతుల

**iv.** " తాన్సుబరీ " ఏం చెప్పాడు?

(క) ఒకభాష దాన్ని మాట్లాడే ప్రజలకన్న గొప్పది.తక్కువది.

(చ) ఒకభాష దాన్ని మాట్లాడే ప్రజలకన్న గొప్పదీకాదు. తక్కువదీకాదు.

(ట) ఒక భాష ఆంగ్ల భాషకన్నా గొప్పదీకాదు. తక్కువదీకాదు.

(త) ఇంగ్లీషు మాట్లాడే ప్రజల భాష గొప్పదీకాదు. తక్కువదీకాదు.

**v.** మనదేశంలో మొత్తం జనాభాలో ఇంగ్లీషునేర్చిన శిష్టులసంఖ్య ఎంత?

(క) ఆరుశాతంమంది,

(చ) పదిశాతంమంది

(ట) రెండుశాతంమంది,

(త) ఎనిమిదిశాతంమంది

భాగం – ' బి '

**2.** కిందసూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. **1 X 6 = 6**

విజయనగరంలో నివసిస్తున్న సుజాత తన పాఠశాలలో జరుపుకున్న గణతంత్రదినోత్సవ వేడుకలను వివరిస్తూ అమలాపురంలో ఉన్న తన స్నేహితురాలు కమలకు రాస్తున్నట్లు లేఖ రాయండి.

**3.** కింది వాటిలో ఏదేని ఒకో దానిని గురించి వివరిస్తూ రెండువందల పదాలకు మించకుండా వ్యాసం రాయండి. **1 X 8 = 8**

**1)**వన్యప్రాణి సంరక్షణ.

**2)**ప్రచార సాధనాలు

**3)**విద్యార్థులు – సంఘసేవ

**4)** నీకునచ్చిన క్రీడాకారుడు.

భాగం – ' సి '

**4.** కింది ప్రశ్నల కింది జవాబులలో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **4 X 1 = 4**

**i).** యతి ' **10** ' వ అక్షరం గల వృత్తపద్యం ఏది?

(క) చంపకమాల,

(చ) ఉత్పలమాల

(ట) పై రెండూ కాదు.

(త) కందపద్యం

ii). "నిడుజడదాకి యెందు జనసేరక యాకటగ్రుస్సి చెట్టుపల్"
ఈ పద్యపాదంలో గల గణాలు ఏవి?
(క) భ ర న భ భ ర వ
(చ) న జ భ జ భ జ ర
(ట) న జ భ జ జ జ ర
(త) న ర భ జ జ జ ర

iii). చంపకమాలా వృత్తపద్యంలో ఎన్ని అక్షరాలు ఉంటాయి.
(క) 20 అక్షరాలు, (చ) 22అక్షరాలు,
(ట) 19అక్షరాలు, ~~(త) 21 అక్షరాలు,~~

iv). ప్రాసాక్షరం, అంటే?
(క) ప్రతిపాదంలో రెండో అక్షరం,
(చ) ప్రతిపాదంలో మొదటి అక్షరం,
(ట) ప్రతిపాదంలో చివరి అక్షరం,
(త) ప్రతిపాదంలో మధ్య అక్షరం,

5. ప్రశ్నలకింద ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరియైనదానిని ఎన్నుకొని రాయండి. **4 X 1 = 4**

i). ' కోపాగ్ని ' ఏ సమాసం -
(క) ద్విగు సమాసం,
(చ) బహువ్రీహి సమాసం,
(ట) రూపక సమాసం,
(త) ద్వంద్వ సమాసం,

ii). " పంచపాండవులు " విగ్రహవాక్యం.
(క) పంచ కట్టిన పాండవులు.
(చ) పంచదార తిన్న పాండవులు
(ట) నాలుగు సంఖ్య గల పాండవులు.
(త) అయిదు సంఖ్య గల పాండవులు.

iii). " ఉభయ పదార్థ ప్రాధాన్యం కలది " ఏ సమాసం.
(క) ద్వంద్వ సమాసం
(చ) బహువ్రీహిసమాసం
(ట) ద్విగు సమాసం
(త) రూపక సమాసం

iv). బహువ్రీహి సమాస లక్షణం.
(క) ఉభయ పదార్థ ప్రాధాన్యం గలది.
(చ) సంఖ్యా పూర్వ పదం గాగలది.
(ట) అన్యపదార్థ ప్రాధాన్యం గలది.
(త) ఉభయ పదార్థం, పూర్వ పదార్థ ప్రాధాన్యం గలది.

6. ప్రశ్నలకింద ఇచ్చిన జవాబులలో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **4 X 1 = 4**

**i).** ‘ కర్మ ధారయం’ అనగా?

(క) క వర్ణముతో మొదలైన పదాలు,

(చ) విశేష్య విశేషణములతో కూడినది.

(ట) విశేష్య, నామవాచకములతో కూడినది.

(త) సర్వనామం, నామవాచకం కలది.

**ii).** ‘ ఆమ్రేడితం ’ అనగా?

(క) ద్విరుక్తం యొక్క పరరూపం.

(చ) ద్విరుక్తం యొక్క పూర్వరూపం.

(ట) రెండు పదాల కలియక.

(త) విగ్రహవాక్యం చెప్పుట.

**iii).** పడ్వాది సంధికి ఉదాహరణ.

(క) పేదరాలు, (చ) విరసపుమాట,

(ట) భయపడు, (త) కట్టకడ.

**iv.** ‘ ఏకైక ’ ఈ పదం విడదీస్తే

(క) ఏ + కైక, (చ) ఏకై + క

(ట) ఏకి + ఐక (త) ఏక + ఏక

**7.** కింది జాతీయాలలో రెండింటికి అర్థాలు రాసి, సొంతవాక్య ప్రయోగం చేయండి. **2 X 2 = 4**

**1.** కరతలా మలకం

**2.** నేతి బీరకాయ

**3.** కాకి బలగం

**4.** శ్రీకారం చుట్టు

**8.** కింది సామెతలలో రెండింటికి అర్థాలు రాయండి. **2 X 1 = 2**

**1.** కాకిపిల్ల కాకికి ముద్దు.

**2.** హనుమంతుని ముందు కుప్పిగంతులు

**3.** అభ్యాసం కూసువిద్య

**4.** ముంజేతి కంకణానికి అద్దమేల?

## భాగం – ‘ డి ’

**9.** కింది ప్రశ్నలలో ఒకదానికి జవాబు రాయండి. **1 X 4 = 4**

**1.** చేనేత వారోత్సవాలు ఎందుకు జరుపుకుంటున్నారు?

**2.** దోపిడీ అంటే ఏమిటి?

**3.** మన జాతీయ సంస్కృతి ఎట్లా రూపొందుతుంది?

10. కింది వాటిలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. **1 X 2 = 2**

1. బాబాయి స్టేషను నుంచి ఎందుకు తిరిగి వచ్చాడు?
2. నాగరిక సమాజంలో సంబంధ బాంధవ్యాలు ఎలా ఉంటాయి?

11. కింది వానిలో రెండింటికి అర్థ సందర్భాలు రాయండి. **2 X 3 = 6**

1. అతన్ని తీసికెళ్ళడం శుద్ధదండుగ
2. అందరూ ఒక్కసారిగా మాట్లాడుతున్నారు.
3. ఎవరికివారే యమునాతీరే.
4. అతనికి ఈ ప్రేమను నమ్మాలో నమ్మరాదో తెలీలేదు.

12. కింది పద్యాలలో ఒక దానికి ప్రతి పదార్థం రాయండి. **1 X 8 = 8**

1. అటజని కాంచె భూమిసురుఁ డంబరచుంబి శిరస్సరజ్ఝరీ
పటల ముహుర్ముహుర్లుఠదభంగ తరంగ మృదంగనిస్స్వన
స్ఫుటనటనాను కూల పరిపుల్ల కలాప కలాపి జాలమున్
గటక చరత్కరేణు కరకంపితసాలము శీతశైలమున్.

2. ఇది ప్రళయాగ్నిఁబోలె దెసలెల్లను గప్పగ విస్ఫులింగముల్
వదలక వాయుసారథి జవంబున దా నిట వచ్చె నేమిసే
యుదు సుతులార యీబి లము నొయ్యన పోయి చొరుండు దీనిగ
ప్పెద ఘనపాంసు జాలముల భీమ శిఖావళి దాక కుండగన్.

13. కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. **1 X 4 = 4**

1. జరిత మాతృహృదయాన్ని వివరించండి?
2. 'ఇట్లు పొఱపైచితె మిన్నులు పడ్డచోట' అని ప్రవరుడు ఎందుకు చింతించాడు?

14. కింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **2 X 3 = 6**

1. వెడలు తెరువెయ్యదియో!
2. విధికృతము గడవనేరగ లావె
3. పయి పయిన్ మధ్యాహ్నమున్ తెల్పెడిన్
4. పాణ భయంబున గగనంబున కెగసి చనెను

15. కింది వానిలో ఒక ప్రశ్నకు వ్యాసరూప సమాధానం రాయండి. **1 X 8 = 8**

1. పార్వతీశం రైలుప్రయాణంలో ఒక హాస్యస్ఫోరక సన్నివేశాన్ని వివరించండి?
2. పార్వతీశం బారిష్టరు చదవాలను కోవడానికి కారణాలేమిటి?
3. పార్వతీశం ఇంగ్లాండులో ఏయే ఇబ్బందులు కలుగవచ్చునని ఊహించాడు?

*************************************************************